# ఉపనిషద్ రత్నావళి



కళానిధి సత్యనారాయణ మూర్తి

శ్రీ వేద భారతి

# ఉపనిషద్ రత్నావళి - 1

**కళానిధి సత్యనారాయణ మూర్తి**

**ప్రథమ ముద్రణ** : సెప్టెంబరు, 2010

**ద్వితీయ ముద్రణ** : అక్టోబరు, 2010

**తృతీయ ముద్రణ** : జూలై, 2011

**చతుర్థ ముద్రణ** : నవంబర్, 2012

కాపీరైట్ : శ్రీ వేద భారతి అనుమతితో యథాతథంగా ఎవరైనను ప్రచురించవచ్చు

వెల : **రూ. 250/- (నాలుగు సంపుటములకు)**

ప్రతులకు :

**1. శ్రీ వేదభారతి**

H - 34, Madhuranagar,
Hyderabad - 500 038.
Ph./Fax.: 040-23812577
Cell : 98494 59316
e.mail : shrivedabharathi@gmail.com
www.shrivedabharathi.org
www.shrivedabharathi.com

**2. Sri K.S.N. Murthy,**

D - 118, Madhuranagar,
Hyderabad - 500 038.
Ph.: 040-23810590
Cell : 94902 95269

**Cover Design :**
**Bhima Rao K.V.,** Computer Artist
Bhimaraokv@yahoo.com

*ముద్రణ :*

**Samhita Graphics**
Ameerpet, Hyderabad - 500016.
Ph.: 040-23731620, 23741620

# I. ఈశావాస్యోపనిషత్తు

**ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే**
**పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణ మేవావశిష్యతే.**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

భగవంతుడు పూర్ణం (అదః పూర్ణం). ఈ విశ్వమూ పూర్ణమే (ఇదం పూర్ణం). పూర్ణమైన ఆ భగవంతుని నుండే ఆవిర్భవించింది ఈ పూర్ణమైన విశ్వంకూడా. పూర్ణము నుండి పూర్ణమును పరిహరిస్తే మిగిలేది పూర్ణమే.

బ్రహ్మము అవ్యక్తస్థితిలో (*Unmanifested*) నున్నప్పుడు నామరూపరహితంగా ఉంటుంది. వ్యక్తమైనపుడు (*Manifested State*) దానికి నామరూపాలుంటాయి. అదే విశ్వం రెండు స్థితులలోను పూర్ణమే. అయితే వ్యక్త స్థితిలో అది శాశ్వతంగా ఉండదు. ప్రళయం వచ్చినప్పుడు విశ్వం మళ్ళీ అవ్యక్త బ్రహ్మంలో లీనమైపోతుంది. అప్పుడూ బ్రహ్మం పూర్ణమే. వ్యక్త స్థితిలోనున్న విశ్వాన్ని శాశ్వత సత్యం అనుకోవడమే అవిద్య లేక మాయ. వ్యక్తావ్యక్త స్థితులలో నుండేది ఒక్కటే అని తాత్పర్యం. భాగవతంలోని ఈ పద్యం తిలకించండి.

క. ఒకపరి జగముల వెలినిడి
యొకపరి లోపలికి గొనుచు నుభయముతానై
సకలార్థ సాక్షియగున
య్యకలంకుని నాత్మమయుని నర్థితలంతున్.

ఈ శాంతి మంత్రం బ్రహ్మము యొక్క పరిపూర్ణత్వాన్ని సూచించి ఆ బ్రహ్మము నుండే ఈ చరాచర ప్రపంచం ఉద్భవించిందని, అందుచేత

# II. కేనోపనిషత్తు

**ఓం ఆప్యాయన్తు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమింద్రియాణిచ సర్వాణి। సర్వం బ్రహ్మో పనిషదం మాఽహం బ్రహ్మనిరాకుర్యాం మామాబ్రహ్మ నిరాకరో దనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు। తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తేమయిసన్తు తేమయిసన్తు॥**

"నా జ్ఞానేంద్రియములు కర్మేంద్రియములు ఆరోగ్యముగా, శక్తిమంతముగా నుండుగాక. నాకు భగవంతుని మీద భక్తి విశ్వాసములు ఉండుగాక. నన్ను భగవంతుడు అనుగ్రహించు గాక. వేదవిహితమైన సద్గుణ సంపన్నుడనై నేనుండుదును గాక".

ఓం శాంతిః శాంతిః శాంతిః

మోక్షమన్నది మానవుడికే సాధ్యం. ఆత్మ స్థావర జంగమాలన్నిటిలోనూ ఉంటుందని భారతీయ తత్త్వశాస్త్రం భావిస్తుంది. ఆత్మ అన్నిటిలోనూ ఉన్నప్పుడు మోక్షం ఒక్క మానవుడికే సాధ్యమని ఎందుకంటున్నారనే ప్రశ్న ఉదయిస్తుంది. దానికి సమాధానం – మనస్సు, బుద్ధి, అహంకారం (*ego*) మానవుడికి మాత్రమే ఉంటాయి. జంతువులలో మనస్సనేది ఉన్నా అంత పరిణితి చెందిన దశలో ఉండదు. మనోబుద్ధ్యహంకారాలు ఉన్నప్పుడే సత్యాన్వేషణ సాధ్యం. ఇవి సక్రమంగా పనిచెయ్యాలంటే శరీరారోగ్యం, దృఢత్వం అవసరం. అనారోగ్యమైన, బలహీనమైన శరీరం మనోబుద్ధ్యహంకారాలను ప్రకాశింపజేయలేదు. అయితే దృఢమైన శరీరమొకటే సరిపోదు. ఈ దృశ్యమాన విశ్వాన్ని

# III. ముండకోపనిషత్తు

## (ఒకటవ అధ్యాయం - 1వ భాగం)

## శాంతి పాఠము

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః**
**స్థిరైరంగైస్తుష్టువాగ్ంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః॥**
**స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।**
**స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతి ర్దధాతుః ॥**
**ఓం శాంతిః। శాంతిః। శాంతిః॥**

ఓ పూజ్య దేవతలారా! మా శ్రవణేంద్రియాలతో మేమెప్పుడు మంగళ ప్రదమైనవే (వేద మంత్రాలు) వినెదముగాక; యజ్ఞములను నిర్వహించుటలో నిష్ణాతులమైన మేమెప్పుడు మా చక్షువులతో శుభప్రదమైన వాటినే (యజ్ఞ సంభారాలు) వీక్షించెదము గాక; ఆరోగ్యవంతమైన మనోవాక్కాయములతో మిమ్ములను కీర్తించెదముగాక; భగవద్దత్తమైన ఆయుస్సును సంపూర్ణముగా అనుభవించెదముగాక; శాస్త్రములందు కీర్తించబడిన ఇంద్రుడు, సర్వజ్ఞుడైన సూర్యభగవానుడు, గరుత్మంతుడు, అనూరుడు, బృహస్పతి మాకు శుభముల నొసగుగాక!

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

## 1. అవతారిక

ఆధిదైవిక, ఆధిభౌతికమైన విఘ్నాలు, ఆధ్యాత్మిక ఆటంకాలు, లేకుండా విద్యాభ్యాసం జరగాలంటే దేవతల అనుగ్రహం ఆవశ్యకం.

# IV. ప్రశ్నోపనిషత్తు

## శాంతి పాఠము

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః**

**స్థిరైరంగైస్తుష్టువాగ్ంస స్తనూభిః వ్యశేమ దేవహితం యదాయుః॥**

**స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వవేదాః ।**

**స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః స్వస్తి నో బృహస్పతి ర్దధాతుః ॥**

**ఓం శాంతిః। శాంతిః। శాంతిః॥**

## 1. అవతారిక

ముండకోపనిషత్తు లాగే ఈ ఉపనిషత్తు కూడా అథర్వవేదానికి చెందిందే. అందుచేత శాంతిపాఠం రెండింటికి ఒకటే. తత్త్వజిజ్ఞాసకు అవసరమైన బాహ్య, ఆంతరంగిక శాంతిని ప్రసాదించమని దేవతలను ప్రార్థించిన తర్వాతే సత్యశోధన కుపక్రమించడం ఉపనిషత్తులు ప్రవేశపెట్టిన సత్సాంప్రదాయం.

ముండకోపనిషత్తు అద్భుతమైన తత్త్వబోధ చేసింది. ఆ తత్త్వాన్నే మముక్షువులకు సులభంగా అవగాహన కావడానికి ఈ ప్రశ్నోపనిషత్తు విస్తరించి వివరించింది. అందుచేత ముండకోపనిషత్తుకు ఇది అనుబంధం అనుకున్నా తప్పులేదు.

కాత్యాయన వంశజుడైన కబంధుడు, భృగువంశజుడైన వైదర్భి, ఆశ్వలాయన వంశస్థుడైన కౌసల్యుడు, గర్గమహర్షి సంతతికి చెందిన

# V. తైత్తిరీయోపనిషత్తు

## శాంతిపాఠం

హరిః ఓమ్ శం నో మిత్రః శం వరుణః । శం నో భవత్వర్యమా। శం న ఇంద్రో బృహస్పతిః। శం నో విష్ణు రురుక్రమః। నమో బ్రహ్మణే । నమస్తే వాయో । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మాసి । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మ వదిష్యామి । ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి । తన్మామవతు । తద్వక్తారమవతు । అవతు మామ్ । అవతు వక్తారమ్ ॥

ఓం శాంతి ః శాంతిః శాంతిః ॥

శిష్యులమైన మాకు, మా ఆచార్యదేవులకు, సూర్య భగవానుడు, వరుణదేవుడు, అర్యముడు, ఇంద్రుడు, బృహస్పతి, విష్ణుదేవుడు శుభములనిచ్చెదరు గాక!

వాయురూపములోనున్న బ్రహ్మమునకు నమస్కారము! ఓ వాయుదేవా నీకు నమస్కారము! నీవు ప్రత్యక్ష బ్రహ్మము! నీవే ప్రత్యక్ష బ్రహ్మము, ఋతము, సత్యము అని చెప్పుచున్నాను. విద్యార్థులమగు మమ్ములను, మా ఆచార్యదేవులను తాపత్రయముల నుండి కాపాడుమని బ్రహ్మమును వేడుకొనుచున్నాము.

(మిత్రావరుణులు ప్రాణాపానాలకు, పగటికి రాత్రికి అభిమాన దేవతలు. అర్యముడు, ఇంద్రుడు, బృహస్పతి, విష్ణువు వరుసగా కన్నులకు, బలమునకు, వాక్కునకు, పాదములకు అభిమాన దేవతలు)

ఓం శాంతిః శాంతిః శాంతిః

# VI. ఛాందోగ్యోపనిషత్తు

**ఓం ఆప్యాయన్తు మమాంగాని వాక్ప్రాణశ్చక్షుః శ్రోత్రమథో బలమింద్రియాణిచ సర్వాణి। సర్వం బ్రహ్మౌ పనిషదం మాఽహం బ్రహ్మనిరాకుర్యాం మామాబ్రహ్మ నిరాకరో దనిరాకరణ మస్త్వనిరాకరణం మేఽస్తు। తదాత్మని నిరతే య ఉపనిషత్సు ధర్మాస్తేమయిసన్తు తేమయిసన్తు॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**నా జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు ఆరోగ్యముగా శక్తివంతముగా నుండుగాక! నాకు భగవంతుని మీద భక్తివిశ్వాసములు ఉండుగాక! నన్ను భగవంతుడు అనుగ్రహించుగాక! వేదవిహితమైన సద్గుణ సంపన్నుడనై నేనుందును గాక!**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## 1. ప్రవేశిక

బృహదారణ్యకోపనిషత్తు అన్నిటి కంటె పెద్ద ఉపనిషత్తుకాగా, దాని తర్వాత అతిపెద్ద ఉపనిషత్తు ఛాందోగ్యోపనిషత్తు. ఇది సామవేదం చివర ఎనిమిది అధ్యాయాలతో విలసిల్లుతున్నది. దీనిలో మొదటి ఐదు అధ్యాయాలలో అనేక ఉపాసనల గూర్చి, ఓంకార ప్రాముఖ్యాన్ని గురించి, మధువిద్య, శాండిల్య విద్య మొదలైన విద్యలు గురించి వివరించబడింది. జ్ఞానోపదేశం ఆరవ అధ్యాయం నుండి ప్రారంభం అవుతుంది. అందుచేత మొదటి అయిదు అధ్యాయాల గురించి అంత ప్రస్తావించ లేకపోయినా నాల్గవ అధ్యాయంలోని సత్యకాముడి కథ మాత్రం చెప్పుకొని, 6,7,8వ అధ్యాయాలలోని కొన్ని విషయాలను క్లుప్తంగా చెప్పుకుందాము.

# VII. ఐతరేయోపనిషత్తు

**వాఙ్మే మనసి ప్రతిష్ఠితా, మనో మేవాచి ప్రతిష్ఠితమ్, ఆవిరావిర్మ ఏధి, వేదస్యమ ఆణీస్థః, శ్రుతం మే మా ప్రహాసీః.. అనేనాధీతేనాహోరాత్రాన్ సందధామి. ఋతంవదిష్యామి. సత్యంవదిష్యామి. తన్మామవతు. తద్వక్తారమవతు, అవతు మా మవతు వక్తార మవతు వక్తారమ్.**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ఓ పరమాత్మా ! నా అవిద్యను తొలగించు ! ఓ వాఙ్మనసులారా మీరిద్దరూ సహకరించుకొని వేదాంత తత్త్వాన్ని నాకందించండి ! గురు ముఖంగా అభ్యసించిన విద్య నన్ను వీడకుండు గాక ! నేను అహోరాత్రాలూ ఈ విద్యను మననం చేసుకుంటూ, దానిలోని సత్యాన్ని మాత్రమే వచిస్తూ ఉండెదను గాక ! ఓ పరాత్పరా ! నన్నూ మాదేశికోత్తమునీ కాపాడు !

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ఈ శాంతిమంత్రంతో ఈ ఐతరేయోపనిషత్తు ప్రారంభం అవుతుంది. పరమాత్మ అనుగ్రహంతో మాత్రమే బ్రహ్మజ్ఞాన అధ్యయన అధ్యాపన క్రియ సాఫల్యమౌతుందనేది మన విశ్వాసం. నిజం కూడా అంతే.

ఋగ్వేదాంతర్గతమైనది ఐతరేయ ఆరణ్యకం. దానిలోని రెండవ ఆరణ్యకంలో నాలుగు, ఐదు, ఆరు, ఆధ్యాయాలలోనిదే ఈ ఉపనిషత్తు. ఈ ఆరణ్యకంలోని కర్మకాండకు సంబంధించిన భాగాన్ని వదలిపెట్టి ఆత్మజ్ఞానానికి సంబంధించిన భాగం మీద మాత్రమే ఆది శంకరులు

# VIII. కఠోపనిషత్తు

**ఓం సహనా వవతు, సహ నౌ భునక్తు,**

**సహ వీర్యం కరవావహై ।**

**తేజస్వి నా వధీత మస్తు,**

**మా విద్విషావహై॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

## 1. ఉపోద్ఘాతం

ఈ ఉపనిషత్తంటే స్వామి వివేకానందకు ఎంతో ఇష్టం. "ఉత్తిష్ఠత! జాగృత! ప్రాప్య వరాన్ని బోధత" మేలుకో! ఉద్యమించు! విజ్ఞుల నాశ్రయించి తెలుసుకో ! (*arise, awake and stop not till the goal is reached*) అని స్వామిజీ ప్రపంచ ప్రజలను నిద్ర నుండి (జడస్థితి నుండి) లేపి, చైతన్య స్వరూపంవైపు ప్రస్థానం సాగించేలా ఉత్తేజపరిచాడు. అయితే ఈ ఉపనిషత్తు ఒక హెచ్చరికకూడా చేసింది. "క్షురస్య ధారా నిశితా దురత్యయా" ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణం చేయడం కత్తిమీద నడవడం వంటిదే (*like walking on a razor's edge*) అని. ఈ వాక్యంతో ప్రభావితుడై, విశ్వవిఖ్యాత ఆంగ్ల నవలాకారుడు సోమర్‌సెట్ మామ్ అనే ఆయన *The Razor's Edge* అనే అద్భుతమైన నవల వ్రాశాడు. ఎందరో ప్రాక్ పశ్చిమ రచయితలు, కవులు, మన ఉపనిషత్తుల ఆలోచనాసరళితో ప్రభావితులయ్యారు.

కృష్ణయజుర్వేదంలోని కఠశాఖా బ్రాహ్మణమునకు చెందినది కనుక ఈ ఉపనిషత్తుకు కఠోపనిషత్తు అని పేరు వచ్చింది. సంప్రదాయానుసారం

# IX బృహదారణ్యకోపనిషత్తు

**ఓమ్ పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే॥**

**పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవా వశిష్యతే॥**

**ఓం శాన్తిః శాన్తిః శాన్తిః**

## 1. ప్రవేశిక

ఉపనిషత్ వాఙ్మయంలోనే మకుటాయమానమైనది బృహదారణ్యకోపనిషత్తు. "బృహత్" అంటే పరిమాణంలో పెద్దది అని అర్థం. 'ఆరణ్యక' అంటే వేదంలో మూడవభాగమైన ఆరణ్యకానికి చెందినది అని అర్థం. 'ఉపనిషత్తు' అంటే గురుముఖంగా అభ్యసించవలసినదని అర్థం. అయితే ఇక్కడ 'బృహత్' అంటే పరిమాణంలో పెద్దది అనే వాచ్యార్థం (*literal meaning*) ప్రధానంకాదు. పరిమాణంలోనే కాక, విషయ విశిష్టత, సమగ్రత, వివరణ అన్నింటిలోనూ అగ్రతాంబూలం ఈ ఉపనిషత్తుకే అని అర్థం.

ఉపనిషత్తులన్నింటిలోనూ ప్రధానాంశం 'బ్రహ్మవిద్య'. 'పరాక్‌ప్రకృతి' అంటే బాహ్యప్రపంచం (*external nature*). దీనికి సంబంధించిన విద్య అపరావిద్య (*lesser knowledge*). 'ప్రత్యక్‌ప్రకృతి' అంటే మనలో ఉండే చైతన్యం (*consciousness or spiritual nature*). ప్రత్యక్ ప్రకృతికి సంబంధించిన విద్య పరావిద్య (*higher knowledge*). ఈ రెండు విద్యల మేలు కలయికే బ్రహ్మవిద్య. బాహ్య ప్రపంచానికి సంబంధించిన విద్య (అపరావిద్య) బ్రహ్మవిద్యలో భాగం కాదనుకోకూడదు. పోతనగారి ఈ అద్భుతమైన పద్యం చూడండి.

# X. మాండూక్యోపనిషత్

## 1. ఉపోద్ఘాతము

**ఓం భద్రం కర్ణేభిః శృణుయామదేవాః**
**భద్రం పశ్యే మాక్షభిర్యజత్రాః**
**స్థిరైరంగైస్తుష్టువాగ్ం సస్తనూభిర్**
**వ్యశేమ దేవహితం యదా యుః**
**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ఓ దేవతలారా ! మేమెప్పుడు కర్ణపేయంగా శుభములనే వినుదుముగాక ! యజ్ఞానుష్ఠానపరులమైన మేమెప్పుడు శుభములనే చూతుము గాక ! దృఢమైన శరీరంతో అరోగ్యంగా ఉందుము గాక ! భగవద్దత్తమైన ఆయుస్సును సంపూర్ణంగా అనుభవింతుముగాక!

ఆధి దైవిక, ఆధి భౌతిక, ఆధ్యాత్మిక విఘ్నములు మాకు కలుగకుండుగాక

ఈ శాంతి మంత్రంతో ఈ ఉపనిషత్తు ప్రారంభం అవుతుంది. ఆధ్యాత్మిక విద్యను అధ్యయనం చేయడంలో అవరోధాలు కలుగకుండు గాక ! అని భగవంతుడికి ఇది వేడుకోలు. అథర్వణ వేదానికి చెందిన మాండుక్యోపనిషత్తు పరిమాణంలో చిన్న, సత్యావిష్కరణలో మిన్న. కేవలం పన్నెండు మంత్రాలలో అనల్ప విషయ వివరణ చేయబడడం వల్ల ఈ ఉపనిషత్తును అర్థం చేసుకోవడం చాలా కష్టమని వ్యాఖ్యాతలు ఒప్పుకొనిన విషయం. ముక్తిని కోరుకునేవారు ఒక్క మాండూక్యోపనిషత్తు చదివితే చాలు, వారికి మార్గం సుగమం అవుతుందని నానుడి. అయితే మన ప్రాచీన

# శ్వేతాశ్వతరోపనిషత్తు

## మొదటి అధ్యాయం

### 1. ఉపోద్ఘాతం

**ఓం సహనావవతు। సహనౌభునక్తు। సహవీర్యం కరవావహై।**

**తేజస్వి నా వధీతమస్తు। మా విద్విషావహై॥**

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

ఈ ఉపనిషత్తు కృష్ణ యజుర్వేదములోనిది. శ్వేతాశ్వతర మహర్షి దీనికి ద్రష్ట అవడంచేత ఆయన పేరుతో ఇది ప్రసిద్ధి చెందినదని కొందరు, అశ్వతర=గుఱ్ఱములవలె ప్రవర్తించు జ్ఞానేంద్రియములను, శ్వేత=పరిశుద్ధము చేయు లేక నియంత్రించు అనే అర్థంలో ఇంద్రియ నిగ్రహాన్ని పెంచే ఉపదేశం చేసే ఉపనిషత్తవడంచేత దీనికా పేరు వచ్చిందని మరి కొందరు అంటారు.

ఆది శంకరులు వ్యాఖ్యానించిన దశోపనిషత్తులలో ఇది చేరలేదు. ఇది అంత ప్రాచీనమైనది కాదని, కొంత అర్వాచీనమైనదని అంటారు. ఈ ఉపనిషత్తు మీద కూడ శాంకర భాష్యం ఉంది కాని దానిలోని శైలిని పరిశీలించిన పండితులు ఆ భాష్యం ఆదిశంకరుల భాష్యం కాదని శంకర పీఠాన్ని అలంకరించిన మరొక శంకరాచార్యులు వారెవరైన రచించి ఉంటారని అభిప్రాయపడుతున్నారు. అయితే ప్రస్తుతం శాంకరభాష్యంగా ప్రచారంలోనున్న భాష్యాన్నే అందరూ అనుసరిస్తున్నారు.

ఈ ఉపనిషత్తు ఏ ఒక్క సిద్ధాంతాన్ని కచ్చితంగా బలపరచదు. జ్ఞానమార్గం, భక్తి మార్గం, అద్వైతం, సాంఖ్యం, యోగం – ఇలా అనేక సిద్ధాంతాలను సమర్ధించే మంత్రాలు ఇందులో ఉండడంచేత ఆయా సిద్ధాంతాలను బలపరచుకోవడానికి ఇందులోని మంత్రాలను, ఆయా సిద్ధాంతులు ప్రాయికంగా ఉపయోగించుకుంటూంటారు.

వేదమంత్రాలు అనేకం ఈ ఉపనిషత్తులో ఉన్నాయి. కఠోపనిషత్తు నుండి ముండకోపనిషత్తు నుండి మంత్రాలను విరివిగా ఈ ఉపనిషత్తు పరిగ్రహించింది. ఆదిశంకరులు తమ బ్రహ్మసూత్ర భాష్యంలో ఈ ఉపనిషత్తులోని మంత్రాలను విరివిగా ఉంటంకించారు. అందుచేత ఆది శంకరులు వ్యాఖ్యానించిన దశోపనిషత్తులలో ఇది చేరకపోయినా, ఒక ప్రసిద్ధమైన ఉపనిషత్తుగా ఇది ప్రచారంలో ఉంది. ఈ ఉపనిషత్తు ఆరు అధ్యాయాలుగా విభజింపబడింది. మొత్తం 113 మంత్రాలున్నాయి.

## 2. పండిత సమావేశం

మిగతా ఉపనిషత్తులవలె ఇది గురుశిష్య సంవాదరూపంలో లేదు. ఒకప్పుడు సత్యాన్వేషణ చేసే కొందరు పండితులు ఒకచోట చేరారు. చర్చించారు. చర్చలో ఈ ప్రశ్నలుదయించాయి. ఈ నామ రూపాత్మకమైన విశ్వానికి కారణం బ్రహ్మమా? జీవజాలం ఎక్కడ నుండి ఉద్భవించింది? ఎవరి ప్రభావం వల్ల జీవిస్తున్నది? గమ్యం ఎక్కడికి? సుఖదుఃఖాలు, జననమరణాలు మొదలైన ద్వంద్వప్రకృతికి లోనై ఎవరి నియతిలో బ్రహ్మవిదులమైన మనం జీవిస్తున్నాం?

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Upanishad+Ratnavali+Revised**

* * *